# స్థానిక కోటాలో ఎమ్మెల్సీగా ఆల..?

- అధికారికంగా ప్రకటించడమే తరువాయి..
- అందరి ఆమోదంతో ఆలకు స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ..!?



**భూత్పూర్,మార్చి 3,ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గం నుంచి స్వల్పపాటి ఓట్లతో ఓటమి పాలైన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ టికెట్టు ఇవ్వనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్‌ఎస్) ఆవిర్భావం నుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉంటూ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్‌కు అత్యంత నమ్మకస్థుడిగా,పార్టీకి విధేయుడిగా మంచి మార్కులు కొట్టేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్టు ఇచ్చే ఛాన్స్ ఉందని పలవురు పార్టీ నాయకులు,స్థానిక నేతలు పేర్కొంటున్నారు.రెండు సార్లు దేవరకద్ర అసెంబ్లీ స్థానం ఎమ్మెల్యేగా గెలిచి చెక్ డ్యాం నిర్మాణాలలో రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలిపి నియోజకవర్గ ప్రజల్లో చెరగని ముద్రను వేశారు ఆల.ఇటు అదిష్టానంతోను,అటు నియోజకవర్గ ప్రజల్లోని మంచి మార్కులు కొట్టిన ఆలకు స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ టికెట్టు ఖాయమనే ఆశాభావాన్ని పలువురు సర్పంచులు,ఎంపిటీసీలు,మండల పరిషత్ చైర్మన్లు వ్యక్తం చేస్తున్నారు.గడచిన వంద రోజులుగా స్తబ్ధతతో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి,బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యనేతలు,నాయకులు,కార్యకర్తల్లో రాష్ట్రంలో త్వరలో జరిగే ఎంపి,ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని,ఎమ్మెల్సీగా ఆలను గెలిపించుకోవాలనే కసితో ఎంపిటీసీలు,సర్పంచులున్నట్లు తెలుస్తోంది.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

- 6 గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోంది...
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట,మార్చి03 ప్రభాతవార్త:**పేద సబ్బండ వర్గాల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణం లోని మున్సిపాలిటిలోని 5వ వార్డులో ప్రజలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి లబ్ధిదారులకు సిలిండర్స్‌ను అందించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క పేద వారికి అందే విధంగా ప్రజా పాలన కొనసాగిస్తామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి రాష్ట్రంలో మనుగడ లేక ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణ లు చేస్తుందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన 6 గ్యారెంటీలను రాష్ట్రంలో తప్పకుండా అమలు చేసి తీరుతామన్నారు. ప్రతిపక్ష నాయకులు 6 గ్యారెంటీలు అమలు చేయరని అవాస్తవ ఆరోపణలు చేయడం మానుకోవాలని ప్రతిపక్ష నాయకులకు ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు గోపాల్‌రెడ్డి, రామనాథం, ఖాదర్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.



అర్హులైన లబ్ధిదారులకు సిలిండర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

# పార్లమెంట్ ఎన్నికల్లో కార్ ఫంక్చర్ కావడం ఖాయం...

- 17 స్థానాల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగిస్తోంది...
- పీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ మల్లురవి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ మల్లురవి

**వెల్దండ, మార్చి 03 ప్రభాతవార్త:**రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కార్ ఫంక్చర్ కావడం ఖాయమని పీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ మల్లురవి జోస్యం చెప్పారు. వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డితో కలిసి పీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ మల్లురవి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటానని, ఎటువంటి అనుమానాలు లేవని, అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు.గతంలో ఎంపీగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సుపరిచితుడినని, సేవకుడిగా ప్రజలకెంతో సేవలందించానని ఆయన గుర్తుచేశారు.గత అసెంబ్లీఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయమని అధిష్టానం సూచిస్తే... ఎంపీ పోటీ చేస్తానని సూచించానని పేర్కొన్నారు. గత 2019 ఎన్నికల్లో 15రోజుల ముందు టికెట్ కేటాయించడంతో 3లక్షలకు పైగా ఓట్లు వేసి ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఢిల్లీ అధికార ప్రతినిధిగా నియమిస్తే ఎంపీ పదవికి అడ్డు ఉందనే కారణంతో అధికార ప్రతినిధికి రాజీనామా చేశానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి అహర్నిశలు కృషి చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు చేసిన కృషి అమోఘమని, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి 17 పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడానికి నిర్విరామంగా పనిచేయాలన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసి మతోన్మద పార్టీ నుంచి దేశాన్ని రక్షించుకుందామన్నారు. విలేకరుల సమావేశంలో పీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్, తక్కళ్లపల్లి శేఖర్, మట్ట వెంకటయ్యగౌడ్, కొయ్యల పుల్లయ్య, రమేష్, శ్రీను, లక్ష్మణస్వామి, హామీద్ తదితరులు ఉన్నారు.


## పల్స్ పోలియో కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే..

**అచ్చంపేట,మార్చి03ప్రభాతవార్త:**ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సందర్శించి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద ఐదు సంవత్సరాల చిన్నారులకు పల్స్ పోలియో డ్రాప్స్ వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్స్ పోలియో డ్రాప్స్ ద్వారా పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యమన్నారు. తమ చిన్నారులు పోలియో భారిన పడకుండా ప్రతి ఒక్కరు కేంద్రాల వద్దకు వెళ్లి బాధ్యతగా పోలియో చుక్కలు వేయించి వారి వందేళ్ల జీవితానికి భరోసా కల్పించాలన్నారు. కార్యక్ర మంలో సీనియర్ నాయకులు అడ్వకేట్ రాజేందర్, కౌన్సిలర్లు వెంకటేష్, గౌరి శంకర్, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.



పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# అప్పుల కుప్పగా మార్చారు..

- మిగులు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు
- గ్యారంటీలు తప్పక అమలు చేస్తాం
- ఇదే నెలలో ఇందరిమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తాం..
- మహబూబ్‌నగర్ గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మంత్రులు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జూపల్లి కృష్ణారావు
- ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రి పొన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 3, ప్రభాతవార్త:** మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 8లక్షల కోట్ల అప్పులపాలు చేసింది కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కాదా అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కాలేదని, ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. అయినా కూడా ప్రభుత్వం మీద ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అప్పులు కట్టడానికి మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. పేదలకు న్యాయం చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తున్నదన్నారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లో రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా పథకం, మహిళలకు ఆర్టీసీబస్సు ఉచితప్రయాణం,రూ.500కే గ్యాస్‌సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేశామన్నారు. ఇదే నెలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కూడా ప్రారంభిస్తామని చెప్పారు. రాష్ట్ర ఖజానాకు కొల్లగొట్టి కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడ్డదని చెప్పారు. బడుగు బలహీన వర్గాల గొంతు పార్లమెంట్‌లో వినిపించాలంటే మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్‌ను గెలిపించాలని కోరారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

**ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన పొన్నం**

తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నంప్రభాకర్‌గౌడ్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. మహబూబ్‌నగర్ గౌడ సమ్మేళనం కార్యక్రమాన్ని హాజరయ్యేందుకు వస్తున్నక్రమంలో నందిగామ స్టేజీవద్ద నారాయణపేట ఆర్టీసీ బస్సు ఎక్కారు.ఈసందర్భంగా ప్రయాణికులతో ముచ్చటించారు. ఫ్రీబస్సు ఎలా ఉంది..అందరికి ఉపయోగంగా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే మరో మూడువేల కొత్త బస్సులు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతరం రాయికల్ వద్ద టోల్‌గేట్ వద్ద బస్సు దిగిపోయారు. మంత్రి వెంట ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

**పేదల సంక్షేమానికి స్వర్ణయుగం..**

**యుద్ధం మిగిలే ఉంది**

**రాష్ట్రంలో 15 పార్లమెంట్ స్థానాలు సాధించాలి**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

పేదల సంక్షేమానికి ఇప్పుడు స్వర్ణయుగం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎఎస్‌ఎన్ ఫంక్షన్ హాలులో జరిగిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మీరు తలుచుకుంటే ప్రభుత్వాలను గెలిపిస్తారు, మీరు తలుచుకుంటే ఆ పార్టీలనే బొందపెడతారు అని, కాబట్టే ఆనాడు సర్వాయి పాపన్న గోల్కొండ కోటను బద్దలు కొడితే, మీరు తలుచుకున్నారు. ఈ రోజు కెసిఆర్ గడీలు బద్దలు కొట్టి ప్రజా పరిపాలన తీసుకొచ్చారని, ఆయన చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ పోటీలోనే ఉండదని, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని తిరస్కరించి బండకేసి కొట్టారని ఆయన స్పష్టం చేశారు. మనకు అసెంబ్లీ ఎన్నికల తోటి యుద్ధం పూర్తికాలేదని, అది కేవలం సెమీఫైనల్ అని, ఫైనల్ మ్యాచ్ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో కనీసం 15 పార్లమెంట్ సీట్లు కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఇవ్వాల్సిన బాధ్యత తీసుకోవాలని, అలాగే మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానాలు భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, భవిష్యత్తులో అభివృద్ధికి అనవవసరమైన ఇబ్బందులు రాకుండా, మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న మనందరిపై బాధ్యత ఉన్నదని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో రాష్ట్ర బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించే విధంగా కార్యాచరణ చేశారని, పేద విద్యార్థులు చదివే గురుకుల పాఠశాలకు అన్నిరకాల మౌలిక వసతులతో పాటుగా సొంత భవనాలు నిర్మాణానికి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు నెలలు కూడా పూర్తి కాకుండానే తెలంగాణ ఆడపడుచులు ఆనందంగా ఉన్నారని వారికి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన 48 గంటల్లో పే ఉచిత బస్ ప్రయాణం ఏర్పాటు – మిగతా4లో..



ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

# మిర్చి రైతుకు తప్పని తిప్పలు..!

**వర్షాభావంతో అరకొర దిగుబడి**
**మద్దతు ధర లేకపోవడంతో మరింత కుంగుబాటు**
**కల్లాల నుంచి కోల్డ్ స్టోరేజ్‌లకు తరలింపు**

**అలంపూర్ మార్చి 3 ప్రభాతవార్త:** ఆరుగాలం చెమటోడ్చి పండిన ఎండు మిరప ధర తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నియోజక వర్గంలో అత్యధికంగా ఇటిక్యాల మానవపాడు, ఉండవెల్లి మండలా ల్లోని గ్రామాల్లో రైతులు మిరప పంటను సాగు చేశారు. అయితే గత ఏడాది మిర్చికి మంచి గిట్టుబాటు ధర ఉండడంతో ఈ ఏడాది విస్తారంగా మిరప పంట సాగు చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా తెగుళ్ళ, సోకి పంటలకు నీరు అందించలేని పరిస్థితి నెలకొంది. ఫలితంగా దిగుబడి సగానికి పైగా పడిపోయాయి.

**పడిపోయిన మిర్చి ధర..**

గత సంవత్సరం మిర్చి ధర క్వింటా 22 వేల వరకు ఉండగా ఈ ఏడాది క్వింటా 12 వేల లోపే ఉంది. ఒకేసారి 10 వేలు తగ్గిపోయిందని రైతులు తెలిపారు. దీంతో పంటను రోజుల తరబడి కల్లాల్లో నిల్వలు చేయాల్సిన పరిస్థితి. ధరలు అమాంతం పడిపోవడంతో వ్యాపారులు కూడా ముందుకు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

**పెరిగిన పెట్టుబడి ఖర్చులు..**

గత ఏడాది ఎకరాకు 20 క్వింటాళ్ల మేర దిగుబడి రాగ ఈసారి ఎకరాకు 5 నుండి 10 క్వింటాలు రావడమే గగనంగా మారింది. తెగుళ్ల మందు 60 వేలు, నీళ్ల మందు రసాయన ఎరువులకు 40 వేలు చొప్పున సగటు ఎకరాకు దాదాపు లక్ష రూపాయలు పైగా ఖర్చు ఇక కాయలు కోయడానికి, గ్రేడింగ్ చేయడానికి అదనంగా 30 వేలు పెట్టుబడుల ఖర్చులు అయినట్లు రైతులు తెలిపారు. ఇక సొంత భూమి లేని రైతులు అయితే ఎకరాకు 20 నుంచి 30 వేల వరకు ముందుగానే కౌలు చెల్లించి మిరప సాగు చేసినట్టు కౌలు రైతులు తెలిపారు. ఎకరాకు 5 నుంచి 10 క్వింటాలు దిగుబడి వస్తే ధర 12 వేలు గిట్టుబాటు ధర ఉంటే రైతులు లక్షల్లో అప్పును మూటగట్టుకునే పరిస్థితి వచ్చిందని రైతులు వాపోతున్నారు.



కల్లాల్లో నిల్వ ఉంచిన మిరపపంట

**వరదరాజు కౌలు రైతు మానవపాడు :**



**మొత్తం మూడు ఎకరాలు కౌలు తీసుకుని మిరప పంటను సాగు చేశాను. రసాయన ఎరువులు నీళ్లు మందు అన్ని కలుపుకుని ఎకరాకు లక్ష రూపాయల వరకు పెట్టుబడిగా పెట్టాను. కోతకు మరో 30 వేలు వచ్చిందని అలా మూడెకరాలకు 4.50 లక్షల పెట్టుబడి అయ్యింది. వర్షాభావ పరిస్థితుల వల్ల, తెగుళ్లతో ఎకరాకు 5 నుంచి 8 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. గిట్టుబాటు ధర 12 వేలు పలుకుతోంది. పంటను అమ్మితే 3 లక్షల మేర వస్తుంది. చివరకు లక్షన్నరా అప్పు మిగిలే పరిస్థితి కనిపిస్తోంది.**

# పార్లమెంట్ టికెట్ ఎవరికి కేటాయించిన నిబద్ధతో పనిచేయాలి...

- అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పార్లమెంట్ ఎన్నికల్లో పునరావృతం కావాలి...
- పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం...
- అబ్కారీ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 03 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ పార్లమెంట్ టికెట్ కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి కేటాయించిన నిబద్ధతతో పనిచేయాలని అబ్కారీ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి పునరావృతం చేసి ఇతర పార్టీలను దెబ్బ తీయాలన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తేజ కన్వెన్షన్ హాల్‌లో ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, గద్వాల జెడ్పీ చైర్ పర్సన్ సునిత తిరుపతయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా – మిగతా4లో..



మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి



సన్నాహక సమావేశానికి హాజరైన కార్యకర్తలు, నాయకులు

# ముమ్మరంగా ఇసుక వ్యాపారం..చేతులెత్తేసిన యంత్రాంగం...

**అనుమతులిచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు**
**పోలీసు హెచ్చరికలు బేఖాతరు..**

**ఉప్పునుంతల, మార్చి 03 ప్రభాతవార్త :** అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయాల్సిన యంత్రాంగం చేతులెత్తేయడంతో మండలంలో ఇసుక వ్యాపారం ముమ్మరంగా సాగుతోంది. అభివృద్ధి సంక్షేమ పనుల పేరుతో అనుమతి పొందిన ట్రాక్టర్లు, టిప్పర్లు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణాకు పూనుకుంటున్నారు. మండల పరిధిలోని మొల్గర సమీపంలో దుందుభి వాగు నుంచి టిప్పర్ల ద్వారా ఇసుక నింపుకొని అచ్చంపేట, కల్వకుర్తి, హైదరాబాద్ ప్రాంతాలకు ప్రైవేట్ ఇంటి నిర్మాణాల కోసం అమ్మకాలు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. స్థానిక ఎస్సై అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసినప్పటికి ఇసుక అక్రమ రవాణాదారుల్లో ఏ మాత్రం భయం లేకుండా పోవడం గమనార్హం. గతవారం రోజుల క్రితం మొల్గర గ్రామస్తులు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న సంఘటనతో స్పందించిన అచ్చంపేట డీఎస్పీ ఉప్పునుంతల ఎస్సైతో కలిసి దుందుభి వాగును పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో ఇసుక అక్రమ రవాణాను అనుమతించేది లేదని అన్నారు. అందుకు అనుగుణగానే ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికి ఇసుక అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. అభివృద్ధి పనుల పేరుతో పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లకు టిప్పర్లకు అనుమతించిన అధికారులు వాటిపై పర్యవేక్షణ లేకపోవడంతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అనుమతులు మాటున యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారని రైతులు అంటున్నారు. ఇంటి దొంగల పై అనుమానం ఇసుక అక్రమ రవాణాకు ఆయా శాఖల లో ఇంటి దొంగలపైనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంటి దొంగల సహకారం లేకుండా ఇంత పెద్ద ఎత్తున ఇసుక తరలివెళ్లే అవకాశం లేదని అంటున్నారు. ఇసుక మాఫియాతో కిందిస్థాయి సిబ్బంది సంబంధాలు కలిగి ఉన్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇసుక మాఫియాకు ఎప్పటిప్పుడు సమాచారాన్ని అందిస్తూ వారికి తోడ్పాటు అందిస్తున్నారని అభిప్రాయపడతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ముందుగా ఇంటి దొంగలపై దృష్టి సారిస్తే ఇసుక అక్రమ రవాణా దానంతల అదే ఆగిపోతుందని పలువురు సూచిస్తున్నారు.

**అధికారం మాది మా ఇష్టం...**

మొల్గర, పెద్దాపూర్ గ్రామ సమీపంలో ఉన్న దుందుభి వాగు నుంచి ఏకంగా యంత్రాలతో తోడేస్తున్నారు. అధికారం మాది ఇది మా ఇష్టం అంటూ రెచ్చిపోతున్నారు. అభివృద్ధి పనులు ముఖ్యం కాదు. అక్రమ రవాణా చేర వేయడమే తన లక్ష్యంగా కొంతమంది దుందుభి వాగులో టిప్పర్ల ద్వారా అక్రమ వ్యాపారం చేస్తున్నారు. ప్రభుత్వ పనులు అని చెప్పి టిప్పర్ల ద్వారా ప్రైవేట్ వారికి 32 వేల నుంచి 40 వేల వరకు ఇసుకను అమ్మేస్తున్నారు. ఇటీవల అచ్చంపేట పట్టణంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను పట్టుకుని ఆర్డీఓ కార్యాలయంలో అప్పగించిన సంగతి తెలిసిందే. ఇలా ఇసుక తరలివెళ్తే దుందుభి వాగు పరివాహక ప్రాంత రైతులకు ప్రశ్నార్థకమే. భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగు వనరులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆ ప్రాంతంలోని రైతులు ఎన్నికల సమయంలో గ్రామాలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఏకంగా ఇసుక దందానే హామీ లేని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. ఎదుటివారిని ఎదిరించినప్పుడు అదే సిద్ధాంతంతో పని చేయాలి. ఇప్పటికైనా టిప్పర్ల ద్వారా ఇసుక దందా చేయడానికి స్వస్తి పలికి గ్రామాల అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



దుందుభి వాగు నుంచి టిప్పర్ల ద్వారా తరలిస్తున్న ఇసుక



దుందుబి వాగులో ఇసుకను తోడేస్తున్న ఇటాచి (యంత్రం)

వార్త **విలేకరులు కావలెను**

ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకర్లు కావలెను.

**విలేకరులు కావాల్సిన ప్రాంతాలు**

**మహబూబ్‌నగర్ జిల్లా :**
జడ్చర్ల, మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్ ,హన్వాడ, గండీడ్, ముసాపేట

వనపర్తి అర్బన్, వనపర్తి క్రైం, మదనాపురం

**అర్హత :** ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

**ఇంటర్వ్యూ తేదీ:**
తేది: 05.03.2024 (మంగళవారం) ఉదయం 11 గం.కు
జడ్చర్ల యూనిట్ కార్యాలయం నందు
ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

సెల్: 9441615424

## పోలియో మహమ్మారిని తరిమి వేద్దాం..

**అమరచింత మార్చి 3 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినా పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం మూడు రోజులు పాటు జరిగే పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా ఆదివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం జి.ఎస్ భవనం, డిఎంఆర్ హాస్పిటల్,ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన పోలియో నిర్మూలన చుక్కల కేంద్రాలలో అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్,జిఎస్ గోపి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వెయ్యాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం,ఆశ వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిన్నచింతకుంట,మార్చి 03 ప్రభాతవార్త :** 1985, 86 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం సిసి కుంట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉల్లాసంగా జరిగింది. గత 36 సంవత్సరాల క్రితం పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఒక చోటికి చేరి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతంగా ఎదిగేందుకు సహకరించిన గురువులను సన్మానించారు.



ఆనాటి గురువులు దశరథం, కురుమన్న, డేవిడ్, రఫీయొద్దిన్, లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డిలను పూర్వ విద్యార్థులు శాలువా, పూలమాలలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరిని ఒకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకుని సంతోషంగా గడిపారు. ఈ పూర్వ విద్యార్థి సమ్మేళన కో ఆర్డినేటర్ నంబిరాజు ఆధ్వర్యంలో 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. మెజీషియన్ మురళీధర్ విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమ నిర్వాహకులు జహంగీర్, సుందర్, శ్యామ్, బాలరాజు, శ్రీను, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల ఆసుపత్రిని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

**ఉప్పునుంతల,మార్చి 03 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల 30 పడకలఆసుపత్రిని డిప్యూటి డిఎంఅండ్ హెచ్ఓ డా. గీత ఆదివారం సాయంత్రం సందర్శించారు. మండలంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంపై ఆరా తీశారు. మండలంలో ఎన్ని పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశారని, ఎన్ని రూట్లు ఎంచుకున్నారని, ఎంత మంది సిబ్బందితో కార్యక్రమం నిర్వహించారని, లక్ష్యాన్ని ఎంతవరకు పూర్తి చేశారనా ఆరా తీశారు.



అనంతరం పల్స్ పోలియో కార్యక్రమంపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. డిప్యూటి డిఎంహెచ్ఓ డా. గీతతో పాటు ఫార్మసిస్టు శ్రీనివాసులు, వైద్య సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా మండలంలోని ఈరట్వాన్‌పల్లి, వెల్టూరులో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సందర్శించి వ్యాక్సిన్ పట్ల అవగాహన కల్పించారు

## పోలియో చుక్కలు వేయిద్దాం అంగవైకల్యాన్ని జయిద్దాం..

**బాలానగర్ మండలంలో ఘనంగా కొనసాగిన పోలీయో చుక్కల కార్యక్రమం**

**బాలానగర్,మార్చి 03 ప్రభాతవార్త :** పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరం ఐదేళ్లలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. ఆదివారం ఈమేరకు బాలానగర్ మండల పరిధిలోని నేరెళ్లపల్లి గ్రామంలో అంగన్‌వాడి టీచర్లు, ఆశాకార్యకర్తలు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. బాలానగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు.



బిడ్డ అంగ వైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పోలియో చుక్కలు వేయించడమేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్‌గౌడ్ పేర్కొన్నారు. పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిండు ప్రాణానికి రెండు పోలియో చుక్కలు..

**మండలంలో 44 కేంద్రాలలో కొనసాగిన పల్స్ పోలియో చుక్కల పంపిణీ**

**ఇటిక్యాల,మార్చి 03 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం ప్రారంభమైన రెండు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం గ్రామాలలో వైద్యసిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, వాలంటీర్ల ఆధ్వర్యంలో 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుకనకలు వేసే కార్యక్రమం కొనసాగింది. మండలంలోని ఆదివారం మొదటి రోజు 44 పల్స్ పోలియో బూతులలో 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలను వేసే కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది ద్వారా చేపట్టారు.



మండలంలో మొదటి రోజు 90 మేర పూర్తయిందని ప్రభుత్వాసుపత్రి వైద్యశాఖ అధికారులు తెలిపారు. వివిధ కారణాలతో తప్పి పోయిన చిన్నారులకు 4వ తేదీ సోమవారం 5వ తేదీ మంగళవారం వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి వరుస సంఖ్య నమోదు చేస్తూ తప్పిపోయిన చిన్నారులకు అక్కడే పల్స్ పోలియో చుక్కలను వైద్యశాఖ అధికారులు తెలిపారు. అలాగే 4 రూటు కేంద్రాల ద్వారా పల్స్ పోలియో బాక్సులను వైద్య సిబ్బందికి పంపిణీ చేశారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవ కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**వెల్దండ, మార్చి 03 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఈ నెల 8న నిర్వహించే వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కళ్యాణోత్సవ కరపత్రాలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్



తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 8న నిర్వహించే వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో అన్నదానం కృష్ణయ్యచారి, మట్ట వెంకటయ్యగౌడ్, పుల్లయ్య, శ్రీను ముదిరాజ్, కిష్టాలు, మిర్యాల రాజయ్య తదితరులు ఉన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు

**అయిజ మార్చి 3 ప్రభాతవార్త:** పట్టణంలో వెలిసిన శ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఆదివారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులను ఆ లింగం చేసుకుంటూ అభినందించారు. అంతకుముందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సాదరా ఆహ్వానం పలికిన అనంతరం తిక్క వీరేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అలాగే పట్టణానికి చెందిన జోగులాంబ దేవి ఆలయ కమిటీ మెంబర్ అయిన వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్నదేవన్న అలంపూర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నర్సింలు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వావిలాల రంగారెడ్డి రంగు శ్రీధర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భూత్పూర్‌లో చుక్కల మందుకు చక్కటి స్పందన..!!

**- 95శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు..**
**- భూత్పూర్‌లో విస్తృతంగా పల్స్‌పోలియో చుక్కలు వేసిన నాయకులు..అధికారులు..**

**భూత్పూర్,మార్చి3,ప్రభాతవార్త:** ఐదేళ్లలోపు బాలలకు భవిష్యత్తులో పోలియో రాకుండా ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖలు దేశవ్యాప్తంగా ఆదివారం పోలియో ఆదివారంగా పరిగణిస్తూ ఐదేళ్లలోపు చిన్నారులకు ఆదివారం భూత్పూర్ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం ఐదేళ్లలోపు చిన్నారులు మొత్తం 5618 మంది ఉండగా ఇందులో 5335 మంది చుక్కల మందు వేసుకున్నారు.అంటే మొత్తం చిన్నారుల జనాభాలో 95శాతం మంది పిల్లలు చుక్కల మందు వేసుకున్నారు.పోలియో చుక్కల మందును అధికారులు,ప్రజాప్రతినిధులు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డి,మున్సిపల్ ఆవరణలో చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,పీహెచ్‌సీ వద్ద డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్,బస్టాండ్ చౌరస్తా,కేఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన శిబిరాలలో డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్,సీహెచ్ఓ అయూబ్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు,సర్పంచులు,వార్డు సభ్యులు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేశారు.

**పోలియో రహిత సమాజం అందరి లక్ష్యం**

**నిండు జీవితానికి రెండు చుక్కలు**

**చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ**

**బిజినేపల్లి,మార్చి 03 ప్రభాతవార్త :** పోలియో రహిత సమాజం అందరి లక్ష్యం కావాలని జిల్లా ఆరోగ్య ప్రోగ్రామ్ అందరి లక్ష్యం కావాలని జిల్లా ఆరోగ్య ప్రోగ్రామ్ అధికారి డా. జి. సాయినాథ్‌రెడ్డి కోరారు. మండలంలోని పాలెం బిజినేపల్లి, లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆదివారం నేషనల్ ఇమ్యునైజేషన్ డేను పురస్కరించుకొని ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన కేంద్రాల్లో చిన్నారులకు అధికారులు ప్రజాప్రతినిధులు



పోలియో చుక్కలు వేస్తున్న ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి



పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్



పోలియో చుక్కలు వేస్తున్న ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి



పోలియో చుక్కలు వేస్తున్న ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి

పోలియో చుక్కలు వేశారు. డా. జి. సాయినాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం గంగారం గ్రామంలో పాలెం దవాఖానలో పోలియో చుక్కల మందును చిన్నారులకు వేస్తూ, పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో రాకుండా తల్లిదండ్రులు రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పాలెం, బిజినేపల్లి, లట్టుపల్లి, తిమ్మాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని పోలియో చుక్కల పంపిణీ చుక్కలు వేయించాలని కోరారు. పాలెం, బిజినపల్లి, లట్టుపల్లి, తిమ్మాజిపేట ప్రాథమికారోగ్య కేంద్రాల పరిధిలోని పోలియో చుక్కల పంపిణీ పనితీరును ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డా.బి. ఆలోచన,డా.ఎం.శివకుమార్,డా.శ్రీకాంత్,డా.తేజస్విని, డా.మేఘనారెడ్డి, పర్యవేక్షకులు విద్యాసాగర్,కటకంవిజయకుమార్,కిష్టమ్మ,రాణి, ఆరోగ్య కార్యకర్తలు టి.యాదగిరి,నగేష్, సలీం, పద్మ, బొజ్జమ్మ, గంగా, హెలెన్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూత్పూర్‌లో ఘనంగా జాతర సంబురాలు..!!

**- శకటాన్ని తోలిన మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్.. - భక్తులకు అన్నసంతర్పణ చేసిన మురళిధర్‌గౌడ్ దంపతులు..**

**భూత్పూర్,మార్చి3,ప్రభాతవార్త:** గడచిన మూడ్రోజులుగా భూత్పూర్ మునిరంగస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.జాతర ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు శకటోత్సవాలను భక్తులు కన్నుల పండువగా నిర్వహించారు.శకటోత్సవాల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఎద్దులబండ్లను తోలి అందరికి ఆదర్శంగా నిలిచారు.జాతరలో భక్తులు,అన్నార్థులకు అన్నదానం చేసి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి మురళిధర్‌గౌడ్,భవాని దంపతులు తమ భక్తిని,మానవతను చాటారు.ప్రతిరోజు సాయంత్రం భక్తుల వినోదం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రుద్ర డ్యాన్స్ అకాడెమి వారిచే జానపద,సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శించి భక్తులకు వినోదం కల్గించారు.మూడో రోజు శకటోత్సవాలను తిలకించేందుకు జనాలు,భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు.





శకటోత్సవాల్లో భాగంగా ఎద్దులబండిని తోలుతున్న మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్

## సిపిఎం నాయకులుపై అసత్య ప్రచారాలు మానుకోవాలి..

**అమరచింత మార్చి 3 ప్రభాతవార్త:** సిపిఎం పార్టీ నాయకులు భూ కబ్జా చేశారని అసత్య ప్రచారాలు చేస్తున్న బిజెపి నాయకులు తీరు మార్చుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి, జిఎస్ గోపి హెచ్చరించారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేదల పక్షాన నిరంతరం పోరాటం చేసి అమరుడైన జి.శ్రీనివాస్ జ్ఞాపకార్థంగా ఆత్మకూర్ మరికల్ ప్రధాన రహదారి పక్కన 20 గుంటల ప్రభుత్వ స్థలంలో ఐదుగంటలు మాత్రమే జి.శ్రీనివాస్ మెమోరియల్ ట్రస్టు పేరిట రిజిస్ట్రేషన్ చేశామని ఆయన తెలిపారు. సిపిఎం పార్టీ నాయకులు చేస్తున్న పోరాటాలను చూసి ఓర్వలేక ఇలాంటి అసత్యప్రచారాలు చేస్తున్నారని బిజెపినాయకులు చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన ప్రజలను కోరారు. అలాగే భూకబ్జాలకు పాల్పడిన నాయకుల ఆధారాలు బయటపెడతామని వారు తెలిపారు. సిపిఎం నాయకులు ఎలాంటి భూకబ్జాలకు, అవినీతికి పాల్పడినట్లు రుజువు చేస్తే ఏ శిక్షకైనా సిద్ధమని వారు సవాల్ విసిరారు. సిపిఎం పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పనిచేస్తుందని సిపిఎం పార్టీ పై చేస్తున్న బిజెపి నాయకులకు బుద్ధి చేప్తామన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, బి.వెంకటేశ్, ఎస్.అజయ్, ఎస్.రాజు, టి.రఘు,శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.



అమరచింత పట్టణంలో సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

## శివ సన్నిధికి చేరుకోవడం ఎంతో అభినందనీయం...

**-ఏకాదశి పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వాములకు అన్నదాన కార్యక్రమం -ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**అచ్చంపేట, మార్చి 03 ప్రభాతవార్త:** శివ స్వాములు ఎంతో నిష్టతో మండల ధారణ చేసి భక్తి శ్రద్ధలతో పాదయాత్రగా శివనామస్మరణ స్మరిస్తూ శివ సన్నిధికి చేరుకోవడం ఎంతో అభినందనీయమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని సాయినగర్ కాలనీలో ఏకాదశి పాలన సేవా సమితి ఆధ్వర్యంలో శివ స్వాములకు ఏర్పాటు చేసిన పలధారణ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ఏర్పాటు చేసిన శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఫలహార అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి శివ స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ప్రాంతంలో శివస్వాములకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నదాన కార్యక్రమాలతో పాటు పండ్లు, ఫలాలు అందిస్తూ ఇక్కడి ప్రాంత ప్రజలు ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే అభినందించారు. అదే విధంగా పాదయాత్రకు వెళ్తున్న శివస్వాముల ఆరోగ్య సమస్యల పట్ల అన్ని విధాలుగా ఆదుకునేందుకు మన్ననూర్, వటవర్లపల్లి ప్రాంతాల్లో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. శివస్వాములకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన పోలీస్ అధికారులకు, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారమందించి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సేవా సమితి బృందంతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే



## పదవ బెటాలియన్‌లో ధ్వజస్థంభ ప్రతిష్టాపన

**పాల్గొన్న కమాండెంట్ ఎన్.వి. సాంబయ్య**

**ఇటిక్యాల,మార్చి 03 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల పదవ బెటాలియన్‌లో ఆదివారం కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా చేపట్టారు. బెటాలియన్ కమాండెంట్ ఎన్.వి. సాంబయ్య హాజరై ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా వనపర్తికి చెందిన తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ మాజీ బోర్డు మెంబర్ తిరుమల వంశీపాల్ కనకదుర్గ ఆలయం వద్ద ప్రతిష్టాపన చేసిన ధ్వజస్తంభ ఏర్పాటుకు దాతగా ముందుకు వచ్చినట్లు ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. ఇదే సందర్భంగా పాల్గొన్న భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, రిజర్వు ఇన్స్‌పెక్టర్‌లు రాజారావు, రాజు, వెంకటేశ్వర్లు, శ్రీధర్, ఇతర అధికారులు, సిబ్బంది ఎర్రవల్లి గ్రామ ప్రజలు పాల్గొని ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతం చేసినట్లు బెటాలియన్ పోలీస్ అధికారులు తెలిపారు.



ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కమాండెంట్ ఎన్‌వి సాంబయ్య తదితరులు



కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన కమాండెంట్ ఇతరులు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**ఉప్పునుంతల,మార్చి 03 ప్రభాతవార్త :** అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదివారం మండలంలోని వెల్టూరు గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో అమిస్తాపూర్ టైలర్ జహంగీర్ జన్మదిన వేడుకలు..!!

**భూత్పూర్,మార్చి 3,ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌కు చెందిన టైలర్ జహంగీర్ జన్మదన వేడుకల్ని హైదరాబాద్‌లోని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) స్వగృహంలో ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ కేక్ కట్ చేసి కాంగ్రెస్ కార్యకర్త టైలర్ జహంగీర్‌కు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఫ్రోజ్,ఖాజాపాష,తౌఫిక్,మహమూద్,ఇబ్రహీం,ఇంతియాజ్,ఫిరోజ్,జుబేర్,జహంగీర్ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయిలో మెరిసిన నెల్లికొండి యువకుడు

**చిన్నచింతకుంట,మార్చి 03 ప్రభాతవార్త:** మండలంలోని నెల్లికొండి గ్రామానికి చెందిన రఘునాథ్‌రెడ్డి అనే యువకుడు గురుకు టిజిటి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించాడు. ఇతని తండ్రి శేఖర్‌రెడ్డి గ్రామంలోని వ్యవసాయ కూలీగా పని చేస్తూ కుమారుడిని చదివించారు. గురుకుల టిజీటి (సాంఘిక శాస్త్రం)లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ సాధించి ఉద్యోగాన్ని సాధించడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. కష్టపడి చదివినందుకు ప్రభుత్వ ఉద్యోగం రావడం జరిగింది రఘునాథరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన యువకుడు రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## తాటిపర్తిలో నూతన గృహప్రవేశానికి హాజరైన మున్సిపల్ చైర్మన్..!!



**భూత్పూర్,మార్చి 3,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం తాటపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చిన్న యాదయ్య నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి,పార్టీ సీనియర్ నాయకుడు సత్తూర్ నారాయణగౌడ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మిట్ట పర్వతాలు కార్యకర్తలు లవయ్య,శేఖర్,ఈట అంజనేయులు,వెంకటేష్ పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయించాలి..

**మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్**

**మహబూబ్‌నగర్,మార్చి 03 ప్రభాతవార్త :** ఐదేళ్లలోపు పిల్లలందరికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ సూచించారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.పోలియో మహమ్మారిని తరి మేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రులు విధిగా తమ పిల్లలకు తప్పనిసరిగా చుక్కలు వేయించాలన్నారు.సోమవారం కూడా వైద్యారోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి చుక్కలు వేస్తారని సూచించారు.



## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం...

**-పీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ మల్లురవి**



**వెల్దండ, మార్చి 03 ప్రభాతవార్త:** పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని పీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ మల్లురవి అన్నారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ చిన్నారులు పోలియో భారిన పడకుండా 2 చుక్కలు వారి జీవితానికి సంపూర్ణ ఆయూష్య పెరుగుతుందన్నారు. నిండైన జీవితానికి రెండుపోలియో చుక్కలు ఎంతో అవసరమని, 5సంవత్సరాల వ యస్సులోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలన్నారు. తమ చిన్నారులు పోలియో భారిన పడకుండా ప్రతి ఒక్కరు కేంద్రాల వద్దకు వెళ్లి బాధ్యతగా పోలి యో చుక్కలు వేయించి వారి వందేళ్ల జీవితానికి భరోసా కల్పించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యెన్నం భూపతిరెడ్డి, మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, మట్ట వెంకటయ్యగౌడ్, హామీద్, రషీద్, ఎర్ర శ్రీను, పుల్లయ్య, రమేష్, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, శివరాజుతో పాటు తదితరులు ఉన్నారు.

## జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు జన్మదిన వేడుకలు

**అడ్డాకుల, మార్చి 03 ప్రభాతవార్త :** కన్మనూరు గ్రామ పురోహితులు ఉమ్మడి జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు వేదాగమ ప్రవీణ, వీరశైవ విద్వాన్మని శివశ్రీ సురేష్‌శాస్త్రి జన్మదిన వేడుకలు ఆదివారం నాడు కన్మనూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వి. ప్రశాంత్‌రెడ్డి, కురుమూర్తి యాదవ్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు భరత్‌సింహారెడ్డి, బలీదుపల్లి కరాటే కురుమూర్తి యాదవ్, ఖదీర్‌పాషా, భాస్కర్ సాగర్ పాల్గొన్నారు.

## గానుగట్టుతాండలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం..

**వెల్దండ, మార్చి 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గానుగట్టుతాండలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రూ.5లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్‌నాయక్‌తో కలిసి మాజీ సర్పంచ్ పత్యానాయక్‌తో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చుకుంటామన్నారు.



కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రంగమ్మ, భీముడు, నాయకులు వాల్యానాయక్, తాండవాసులు లక్ష్మణ్‌నాయక్, లాలునాయక్, రమేష్, గోపి, బక్య తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో చౌడేశ్వరి ఉత్సవాలు..

**ఉత్సవాల్లో ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్**



**బిజినేపల్లి, మార్చి 03 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. భక్తుల కొంగుబంగారంగా బిజినేపల్లిలోని చౌడేశ్వరి అమ్మవారు విరాజిల్లుతుంది. ఉదయం ఆలయంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో ఆభరణాలతో అలంకరించారు. అనంతరం హోమ కార్యక్రమాలు నిర్వహించారు. యాదవ కులస్తుల ఆధ్వర్యంలో అమ్మవారికి నైవేద్యాన్ని గంపల్లో సమర్పించారు. ఉత్సవాల్లో ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి పాల్గొని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. వేద బ్రాహ్మణులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం



**పెద్దమందడి మార్చి 3 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పరిమళ పేర్కొన్నారు. పెద్దమందడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 26 బూతులు మొబైల్ టీం ఆధ్వర్యంలో 0,5 సంవత్సరాలు గల 4088 మంది పిల్లలకు పల్స్ పోలియో వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు. ఇటుక బట్టిల దగ్గర పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేసి, పిల్లలంద రికి పోలియో వ్యాధి రాకుండా ఈ పోలియో వ్యాక్సిన్ వేయించుకోవాలని అవగాహన కల్పించా రు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సాయి ప్రసాద్, సూపర్వైజర్ ఓం ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు జీవితాన్ని రెండు చుక్కలు..



**రేవల్లి మార్చి 3 ప్రభాతవార్త :** రేవల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ దగ్గర ఆదివారం పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం నిర్వహించారు. ఏఎన్ఎం లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలియో నిర్మూలన ఆరికట్టాలని అన్నారు. పోలియో చుక్కలు వేయించాలని వారు తప్పనిసరిగా ఐదు సంవత్సరాలు లోపు పల్లలకు వేయించాలని అన్నారు. పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరుకృషి చేయాలని పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వెయ్యాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, లక్ష్మి ఆశ వర్కర్లు, అంగ న్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం..

**మహ్మదాబాద్, మార్చి 03 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజిఎస్ ఐదు లక్షల నిధులతో గాంధి విగ్రహం నుండి పోస్టాఫీస్ వరకు సిసి రోడ్డు పనులను పిఎసిఎస్ మాజీ చైర్మన్లు కమతం శ్రీనివాసరెడ్డి, కమతం విష్ణువర్ధన్‌రెడ్డిలు ప్రారంభించారు. గ్రామాల వీధుల్లో ఇబ్బందులు లేకుండా రోడ్డు సౌకర్యం కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయడంతో మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్డు పనులు విస్తృతంగా జరుగుతున్నాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్‌లాల్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దామరగిద్ద విష్ణువర్ధన్‌రెడ్డి, అప్సర్, జునైద్, కొత్త నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతమైన పల్స్ పోలియో..



**లింగాల, మార్చి 03 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం మండలంలో ఆదివారం విజయవంతమైందని వైద్యాధికారులు శివశంకర్, ప్రశాంత్ తెలిపారు. లింగాల కేంద్రంలోని 26 బూతులు ఏర్పాటు చేసి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు. ఆదివారం 1492 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మరో రెండు రోజులు వైద్య సిబ్బంది వచ్చి చిన్నారులకు వేయడం జరుగుతుందని తప్పనిసరిగా తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

# ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి..

**మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిపై వ్యక్తిగత దూషణ మానుకోవాలి: జడ్పీ వైస్ ఛైర్మన్ కోడ్గల్ యాదయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న కోడుగల్ యాదయ్య

**జడ్చర్ల, మార్చి03 ప్రభాతవార్త:** ఉదండాపూర్ ప్రాజెక్టు విషయంలో ఎమ్మె ల్యే లక్ష్మారెడ్డి కోట్ల రూపాయలు తిన్నట్లు నిరూపించాలని, లేని ఎడల జడ్చర్ల ప్రజలకు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని మహ బూబ్‌నగర్ జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య డిమాండ్ చేశారు. జడ్చర్ల లోని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో ఎస్టిమేషన్ పెంచి డబ్బులు దండుకున్నారని ఆరోపించడం తగదని హితవు పలికారు. ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్న రాఘవ కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్ అయిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తుతంకాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గంలో కొనసాగుతున్నారు కాదా ఆయనతోనే ఎన్ని డబ్బులు లక్ష్మా రెడ్డికి ఇచ్చారో నిరూపించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో కిందట కాంగ్రెస్ ఎమ్మెల్యే బృందం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, లక్ష్మారెడ్డిపై నిరాధార ఆరోపణలుచేయడానికి తీవ్రంగా ఖండించారు. ఎన్నికల సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసితులకు ఎకరాకు 15లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు కదా, ఇచ్చిన మాట ప్రకారమే తనభూమి అమ్మి నష్టపరిహారం అందించాలని తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే మల్లురవి కూడా అభివృద్ధిపై ఏనాడు ఆరోపణలు చేయలేదని, వ్యక్తిగతదూషణలు చేస్తే తాముఅదేస్థాయిలో స్పందించాల్సి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో బాదేపల్లిసింగిల్ విండోఛైర్మన్ సుదర్శన్‌గౌడ్, మాజీ వైస్ ఛైర్మన్ పిట్టల మురళి, కౌన్సిలర్ సతీష్, టైగర్ నరసింహ, ఇంతియాజ్, వల్లూరు వీరేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల కుప్పగా మార్చారు..

మొదటి పేజీ తరువాయి భాగం..



మంత్రులు జూపల్లి, పొన్నంను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

చేశామని, అదేవిధంగా ఆరోగ్య శ్రీ పది లక్షలకు పెంచామని, మొన్ననే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అందువల్ల నేడు మా అక్కా చెల్లెళ్ల మొఖంలో వెలుగులను చూస్తుంటే సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో మన బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో బిసి వర్గాల భవిష్యత్తు మొత్తం కూడా సురక్షితంగా ఉంటుందని ఆయన చెప్పారు. తెలంగాణ ఉద్యమం పేరుతో ఆరోజు ఓట్లు వేస్తే గత పది సంవత్సరాలుగా గోసకు గురైనం అని ఇప్పుడు ఏమైనా తప్పు అడుగు వేస్తే, మళ్ళీ మన రాష్ట్రం ఢిల్లీ చేతిలోకి పోతుందని, అప్పుడు ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఇప్పుడు సమయం వచ్చింది మన గురించి మనం భవిష్యత్తు గురించి ఆలోచించే వ్యక్తిని పార్లమెంటు అభ్యర్థిని దీవించాలని బ్రహ్మాండమైన మెజార్టీతో వంశీచందర్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర, మైనార్టీ కమిషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, నాయకులు సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, రాచాల యుగంధర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కేశం నాగరాజు, గంగాధర్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ తదితులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ టికెట్ ఎవరికి కేటాయించిన నిబద్ధతో పనిచేయాలి...

మొదటి పేజీ తరువాయి భాగం..



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం ఎంపీ టికెట్ ఎవరికి కేటాయించిన కార్యకర్తలు అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసి గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, కొంత మంది బీఆర్ఎస్ నాయకులు పని కట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ ఓటమిని జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఎవరెన్ని చేసిన ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్ పార్టీపై ఉందని ఈ ప్రభుత్వాని ఎవ్వరు ఏమి చేయలేరన్నాఉ. దేశం అన్ని విధాల అభివృద్ధి చెందాలన్న, పరిశ్రమలు రావాలన్న, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న దేశ ప్రధానిగా రాహుల్‌గాంధీని గెలిపించాలని దిశా నిర్దేశం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఏ విధంగా గెలిపించారో అదే ఉత్సాహంతో కష్టపడి పనిచేసి పార్లమెంట్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, ముఖ్యంగా గెలుస్తాం కదా అనే భ్రమలో ఉండకుండా ప్రతి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీలను ప్రజలకు తెలుపాలన్నారు. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ నియంతృత్వ పాలనకు ప్రజలు స్వస్తి పలికారని, కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన 60 రోజుల్లో 4 పథకాలను అమలు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త నేటి నుంచి పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలను, నాయకులను మంత్రి కోరారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి హజరైన మంత్రి జూపల్లి కృష్ణారావును ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పాలమూరులో ఒక్క పోలియో కేసు నమోదు కాలేదు..

**పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు రామాంజనేయులు, నర్సింహారెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 03 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ఆదివారం అమలైన పోలియో చుక్కల కార్యక్రమాన్ని పరిశీలన చేసేందుకు పరిశీలకులుగా రామాంజనేయులు, నరసింహారెడ్డి ఆదివారం పాలమూరుకు వచ్చారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో అమలులో వారు పరిశీలించారు. ఈసందర్భంగా రామాంజనేయులు, నర్సింహారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో 2011 నుండి ఇప్పటివరకు పోలియో కేసులు నమోదు కాలేదని మనపక్క దేశాలలో పోలియో కేసులు నమోదయ్యాయి. కాబట్టి పాజిటివ్ ఉన్న దేశాల నుండి మళ్లీ మనదేశంలోకి వచ్చే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. హైరిస్క్ ఏరియాలు అయిన ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, వలస ప్రాంతాలు, సంచార జాతుల నివాసాలలో ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలని, అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి 5 సంవత్సరాల్లోపు వయస్సులోపు ఉన్న ఏ ఒక్క చిన్నారిని వదిలిపెట్టకుండా ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బృందం సభ్యులు మహబూబ్‌నగర్ జిల్లాలో అమలవుతున్న పల్స్ పోలియో కార్యక్రమం కొనసాగుతుందని, అమలులో ఎటువంటి లోపాలు లేకుండా రేపు ప్రతి ఇంటిని సందర్శన గావించి ప్రతి చిన్నారిని వదిలిపెట్టకుండా పోలియో చుక్కలు వేయాలని జిల్లా వైద్యఆరోగ్య అధికారికి సూచించారు. కార్యక్రమంలో డా. కృష్ణ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. శంకర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. శ్రీధర్‌రెడ్డి, డిప్యూటి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రఫీక్ పిఓ టిబి, వైద్య అధికారులు, డా. శివకాంత్, డా. అస్గర్‌అలీ, ఆరోగ్య విద్యా బోధకులు రాజగోపాల్ ఆచారి, నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్మృతి వనంలో అసౌకర్యాల మధ్య ఆటలాడుకుంటున్న చిన్నారులు...

**సౌకర్యాలు కల్పించడంలో మున్సిపల్ అధికారులు విఫలం అంటున్న చిన్నారుల తల్లితండ్రులు...**



స్మృతి వనంలో ఆడుకుంటున్న చిన్నారులు, ఓపేన్ జిమ్‌లో జిమ్ చేస్తున్నా మహిళలు

**గద్వాల ప్రతినిధి మార్చి 3 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సుమారు కోటి రూపాయల వ్యయంతో అరకొర వసతులు కల్పించిన స్మృతి వనం పార్కు నిర్మించి ప్రజాధనం దుర్వినియోగం చేశారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణ నడిబొడ్డున ఉన్నటువంటి పార్కులో చుట్టూ లైట్లు ఏర్పాటు చేయలేదని, రెండవ ఓపేన్ జిమ్ ఏర్పాటు చేయలేదని, తాగునీటి సౌకర్యం చేయలేదని, కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేయాలేదని వాకర్స్ అంటున్నారు. ఈ పార్క్‌కు జిల్లా ఎస్పీ, మున్సిపల్ కమిషనర్, స్థానిక కౌన్సిలర్‌లకు మహిళా వాకర్స్ కలిసి ఇక్కడ ఉన్న సమస్యలు పరిష్కరించాలని సినియర్ సిటిజన్ అధ్యక్షులు మోహన్‌రావు, వాకర్స్ బాబు రెడ్డి, రాముడు, మంజూరు, యూనుస్ ఖాన్, మక్తర్, తిమ్మప్ప, విజయరావు, మాదవి, మంజుల, అరుణ, సంధ్యా రాణి, రాధ, అంజుమ, విజయలక్ష్మి, భాగ్య తదితరులు వినతిపత్రం ఇచ్చారు. లైట్లు వేస్తాము, రెండవ ఓపేన్ జిమ్, తాగునీటి సౌకర్యాలు కల్పిస్తీమని హామీ ఇచ్చి నెల కావస్తున్న ఏర్పాటు చేయడం లేదని వాకర్స్ అవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం..

**పోలియో చుక్కలు వేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు**



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే.

**అలంపూర్ మార్చి 3 ప్రభాతవార్త :** పోలియో రహిత సమాజానికి అందరు కృషి చేయాలని అందులో భాగంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్న పిల్లలు తప్పకుండా పోలియో చుక్కలు వేయించుకోవాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఆదివారం ఉండవల్లి మండల పరిధిలోని పుల్లూర్ గ్రామంలో పంచాయతీ కార్యాలయం నందు 0,5వయస్సులో ఉన్న చిన్నారులకు ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం ఆదివారం ప్రారంభించడం జరిగిందని జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు పిల్లలకు 0 నుండి 5 సంవత్సరాలు గల చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయిద్దామని తెలిపారు. పోలియో రహిత లక్ష్యం మన పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని రేపటి పల్లల భవిష్యత్తుకు నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు మరిచిపోకుండా తప్పనిసరిగా వేయిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాలెంలో ఉచిత కుట్టుమిషన్ కేంద్రం ప్రారంభం

**కొత్తకోట, మార్చి 3, ప్రభాతవార్త :** కొత్తకోట మండలం పాలెం గ్రామంలోని ఎస్సి కాలనీ లో బేతని ఫ్యామిటీ మినిస్ట్రీస్ వారు నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని తాజా మాసీ సర్పంచ్ చాపల రాధ రామ కృష్ణ రెడ్డి, గ్రామ నాయకులు ప్రారంభించారు. ఈ శిక్షణ కేంద్రాని గృహిణిలు, మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని బేతని ఫ్యామిలీ నిర్వాహకులు విలియమ్స్ కోరారు. గ్రామంలో మహిళలకు తమ వంతు సాయంగా కుట్టుమిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఉచిత శిక్షణ కేంద్రాని ఏర్పాటు చేసిన బేతని మినిస్ట్రీస్ వారిని గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ నర్సన్న, నాయకులు వెంకట్ రెడ్డి, బాలరాజ్, గోపాల్, వెంకటయ్య, సత్యం, అంజి, కృష్ణ, సుధాకర్, యువకులు అంజి, గోపాల్, ప్రవీణ్, తరుణ్‌మహిళలు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ చేరిన జింకల కృష్ణయ్య వారి కుమారుడు

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినడాక్టర్ జి.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.ఏఐసిసి కార్యదర్శి**

**వనపర్తి టౌన్, మార్చి 3, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బారసా నుంచి జింకల కృష్ణయ్య వారి కుమారుడు రాజు ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పెద్దలు మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్లలో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫిషర్మెన్ జిల్లా చైర్మన్ నందిమల్ల యాదయ్య ముదిరాజు సింగిల్ విండో మాజీ చైర్మన్ ఐ సత్య రెడ్డి, అల్వాల లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

**పానగల్, మార్చి 3, ప్రభాతవార్త:** విద్యార్థుల సమ్మేళనం కేతపల్లి స్కూల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమ్మేళనానికి విద్యార్థులు మరియు టీచర్లు పాల్గొనడం జరిగింది. టీచర్లు గతంలో జరిగిన విషయాలను పంచుకొని విద్యార్థులు వారు ఉన్నా ఉన్నత విలువలను గురించి గొప్పగా కొన్ని యాడటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరు పాల్గొని ఘనంగా జరుపుకోవడం జరిగింది.

## నేడు కోయిల్‌సాగర్‌లో బిజెపి జెండా ఆవిష్కరణ

**దేవరకద్ర, మార్చి03 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కోయిల్ సాగర్‌లో సోమవారం ఉదయం 9 గం.లకు బిజెపి జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంఛార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణతో పాటు బంగారు శృతి, డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు హాజరవుతారన్నారు. అలాగే దేవరకద్రలోని డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి ఇంట్లో ఉదయం 10 గం.లకు అసెంబ్లీ ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ పదాధికారులు హాజరు కావాలని ప్రశాంత్‌రెడ్డి కోరారు.

## బీచుపల్లిలో పూజలు చేసిన షాద్‌నగర్ ఏసిపి

**ఇటిక్యాల, మార్చి 03 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో ఆదివారం షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఏసిపి రంగస్వామితో ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదా లను అందజేశారు.

## వివాహిత మహిళ అదృశ్యం..

**ఉప్పునుంతల, మార్చి 03 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెనిమిళ్ళ గ్రామానికి చెందిన వివాహిత మహిళ అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. ఉప్పునుంతల ఎస్సై లెనిన్ తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా డిండి మండలం చెరకుపల్లి గ్రామానికి చెందిన గోరటి ఆంజనేయులుతో వనజ వివాహం జరిగింది. అనారోగ్యం కారణంగా తల్లిదండ్రుల స్వగ్రామమైన పెనిమిళ్లలో గతకొన్ని రోజులుగా వనజ ఉంటుంది. మనస్థాపానికి గురైన ఆమె ఇంటినుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లెనిన్ తెలిపారు.

## మధుసూదనశర్మ రేడియో ప్రసంగాలు

**కొల్లాపూర్, మార్చి 03 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎన్మన్‌బెట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త, తెలుగు భాషోపాధ్యాయులు, తెలుగుభారతి సంస్థ ప్రధాన కార్యదర్శి వేదార్థం మధుసూదనశర్మ చేసిన ప్రసంగాలు మార్చి నెల 5,12,19,26 తేదీలలో ఉదయం 6 గం.ల 10 నిమిషాలకు ఆకాశవాణి హైదరాబాద్ ఏ రేడియో కేంద్రం ద్వారా ప్రసారం అవుతాయని, మార్చినెల 5వ తేదీన మౌనం, 12వ తేదీన విమర్శ, 19వ తేదీన తృప్తి, 26వ తేదీన పలకరింపు అనే అంశాలపై తన లఘు ప్రసంగాలు ప్రసారం అవుతాయని ఆయన తెలిపారు. తెలుగు సాహితీ రంగంలో లబ్ద ప్రతిష్టులైన మహాకవుల గురించే కాకుండా, ప్రముఖ రచయితలు చేసిన రచనలపై, అలాగే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు, భారత రాజ్యాంగం నిర్మాణం, ప్రపంచ జ్ఞాన క్షేత్రంగా భారత్, జటప్రోలు సంస్థానం, సాహిత్య సేవ మొదలైన పలు అంశాలపై గతంలో తాను అనేక ప్రసంగాలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తనకు ఈ విధంగా అవకాశం కల్పిస్తున్న ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం అధికారులకు, సిబ్బందికి ఆయన ధన్యవాదములు తెలిపారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

**పోలియో చుక్కల పంపిణీ : డా. రాహుల్**

**చిన్నచింతకుంట, మార్చి 03 ప్రభాతవార్త :** పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాహుల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో చిన్నారికి పోలియో చుక్కలు వేసి పోలియో చుక్కల పంపిణీని వైద్యాధికారి రాహుల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన పాప నుండి 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. మండల వ్యాప్తంగా 31 కేంద్రాలలో 5812 మంది చిన్నారులకు గాను 5629 పోలియో చుక్కల పంపిణీ విజయవంతమైందని అన్నారు. ప్రతి ఒక్కరు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, అంగవైకల్యం రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ పిహెచ్ డా. రాజేష్, ఎంపిహెచ్ఈఓ విజేయేందర్, హెల్త్ సూపర్‌వైజర్లు సలోమి, జగదీశ్వరి, కృష్ణయ్యగౌడ్, డిపిఎంఓ శ్రీనివాసులు, నేత్రాధికారి కొట్ర బాలాజీ, ఎల్డీసి కంప్యూటర్ శ్రీనివాసులు, యుడిసి అబ్బాస్, ఎఎన్ఎం పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ మునేశ్వరి, సిబ్బంది ప్రవీణ్, యాదయ్య, ఆనంద్, ఆయా గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అట్టహాసంగా అంతరాష్ట్ర భవన పోటీలు..

**అయిజ మార్చి 3 ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టణంలో శనివారం రాత్రి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర భజన పోటీలను అట్టహాసంగ నిర్వహించారు. ఇందులో మొదటి బహుమతులను మారుతి భజన మండలి పర్దిపురం, రామంజనేయ స్వామి భజన మండలి మండ్లవోనిపల్లి వారు కైవసం చేసుకున్నారు.